తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
22 డిసెంబర్ 2025
పేజీలు : 8
Follow :

## పల్లెల్లో నేడు కొలువుదీరనున్న

# కొత్త పాలకవర్గాలు..


○ రెండేళ్ల తర్వాత గ్రామపంచాయతీలో స్థానిక పాలన..

○కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాక గ్రామకార్యదర్శుల జేబులో నుంచి అభివృద్ధి పనులకు డబ్బులు చెల్లింపు..

○ కొత్త సర్పంచులకు సవాల్ గా మారనున్న పాలన..




**మేడిపల్లి,భీమారం,డిసెంబర్ 21(జనంసాక్షి):** మేడిపల్లి,భీమారం మండలాల్లోని అన్ని గ్రామాల లోని పంచాయితీలలో నేడు సర్పంచులు,వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మేడిపల్లి మండలంలో 12 గ్రామాలకు, 12 సర్పంచులు,120 వార్డు సభ్యులకు, భీమారం మండలంలో 13 గ్రామాల్లోని సర్పంచులు, 118 వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగేలా అధికారులు ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాల పంచాయతీలలో సోమవారం రోజున కొత్త పాలకవర్గాలు కొలువుతీరనున్నాయి. రెండేళ్లుగా పాలకవర్గం లేక పోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామ పంచాయతీలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడాయి. మరోవైపు గ్రామల పనుల నిర్వహణ కోసం తమ జేబులో నుంచి పెట్టుబడి పెట్టిన పంచాయతీ కార్యదర్శులు బిల్లులు ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా గ్రామాలలో సిబ్బంది వేతనలతో పాటు కరెంటు బిల్లులు,ట్రాక్టర్ నిర్వహణ, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటివి కొలువుదీరే కొత్త సర్పంచ్ లకు సవాళ్లు విసరణున్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వ సహకారం అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులపైనే కొత్త సర్పంచులలో ఆశలు ఉన్నాయి. రెండేళ్లుగా పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదు. ప్రతి గ్రామానికి జనాభా ధమాష ప్రకారం ఒక్కొక్కరికి రూపాయలు 900-1400 చొప్పున నిధులు రానున్నాయి. ఉదాహరణకు ఒక గ్రామంలో మూడువేల జనాభా ఉంటే రూపా యలు 27 లక్షల వరకు నిధులు వస్తాయి. 2024 -25, 2025 -26 రెండు ఆర్థిక సంవత్సరాలకు సంబంధిం చిన 15వ ఆర్థిక సంఘం నిధులు గ్రామ పంచాయితీ లకు రావాల్సి ఉంది. ఈ లెక్కన పంచాయతీలకు రెండే ళ్ల కు సంబంధించిన రూపాయలు 54 లక్షల వరకు 3000 జనాభా ఉన్న గ్రామాలకు రానున్నాయి. గ్రామ పంచాయతీ లలో ఉన్న జనాభా ఆధారంగా పైన తెలిపిన



నిధులు 2026 మార్చి 31 వరకు 15వ ఆర్థిక సంఘం ముగింపుతో రెండు ఆర్థిక సంవత్సరాలకు నిధులు, రెండింతలు వచ్చే అవకాశం ఉండడంతో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కొత్త పాలకవర్గాలు, సర్పంచుల ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే 15వ ఆర్థిక సంఘం ఎన్ని నిధులు ఇస్తే రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ ఎఫ్ సి) ద్వారా అన్ని నిధులు విడుదల చేయాల్సి ఉంటుంది. మొత్తంగా 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ ఎఫ్ సి) నిధుల ద్వారా గ్రామాల్లో జనాభా ధమాస ప్రకారం "చిన్న గ్రామాలకు ఐదు లక్షల నుండి పెద్ద గ్రామాలకు కోటికి" పైగా నిధులు వచ్చే అవకాశం ఉండడంతో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలకు, ఎన్నికలలో గెలుపు కోసం చేసిన పనుల వాగ్దానాలకు పరిష్కారం దొరుకుతుందని నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు ఆశతో ఉన్నారు.

**ఎన్నికల కోసం పెట్టిన పైసల ఖర్చులు చెప్పాల్సిందే..**

పంచాయతీ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులతో పాటు ఓడిపోయిన వారు కూడా ఎన్నికల ఖర్చులను 45 రోజులలో చెప్పాల్సిందిగా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. నిబంధనల ప్రకారం 5 వేల లోపు జనాభా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు రూపాయలు 1.50 లక్షలు, వార్డు సభ్యుల ఖర్చు రూపాయలు 30 వేలుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. అలాగే 5వేలకు మించి జనాభా ఉన్న గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థుల ఖర్చు రూపాయలు 2.50లక్షలు, వార్డు సభ్యుల ఖర్చు రూపాయలు 50వేలుగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. తొలి విడతలు ఎన్నికలు పూర్తయినందున అభ్యర్థులు జనవరి 24 తేదీ లోపున ఎన్నికల ఖర్చులను సంబంధిత ఎంపీడీవోలకు అందజేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఆయా అభ్యర్థులు అందించిన ఎన్నికల ఖర్చుల వివరాలను పరిశీలించి ఎంపీడీవోలు టీఈపోల్ వెబ్సైట్లో అప్లోడ్ చేయనున్నారు. తప్పుడు సమాచారం ఇచ్చినవారు 2018 లోని సెక్షన్ 23 ప్రకారం పదవిని కోల్పోవడంతో పాటు వచ్చే మూడేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోతారు.

# ముగిసిన క్రీడా పోటీలు..

**గోదావరిఖని, జనంసాక్షి:**
కరీంనగర్ ఉమ్మడి జిల్లా మైనారిటీ గురుకులాల జోనల్ స్పోర్ట్స్ మీట్ -2025 ముగింపు వేడుకలు బొమ్మకల్ లో గల కరీంనగర్ బాయ్స్ -1(సి.ఈ.ఓ)లో ప్రిన్సిపాల్ వీర్ల మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తేదీ : 19.12.2025 న ప్రారంభం అయిన ఇట్టి జోనల్ స్పోర్ట్స్ మీట్ కు ఉమ్మడి జిల్లా నుండి తొమ్మిది గురుకులాల నుండి సుమారు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిపెడు తూనే శారీరక మానసిక ధృడత్వాన్ని పెంపొం దించే క్రీడలకు సైతం ప్రత్యేకతను ఇవ్వాలనీ కోరారు.క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తే రాబోయే రోజు లలో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు చురుకుదనంగా, ఆరోగ్యంగా ఉండటానికి క్రీడలు కూడా ఎంతో మిగతా 5లో



# వడ్డెర సంఘం అధ్యక్షులుగా చందు ఏకగ్రీవం



**ముస్తాబాద్ డిసెంబర్ 21 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని వడ్డెర సంఘం అధ్యక్షులుగా ఒళ్ళేపు చందున ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు చందు మాట్లాడుతూ మండలంలో వడ్డెర కులస్తులు కులవృత్తి చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఏ నాయకుడు వచ్చినా వడ్డెర కులస్తులు పట్టించుకోవడం లేదు మండలంలో వడ్డెర సంఘాన్ని రాష్ట్రస్థాయిలో తీసుకెళ్తాము, మా సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతాం జనవరిలో 11వ తేదీన వడ్డే బాపన్న సంబరాలు ఘనంగా చేసుకుంటాం భారీ ఎత్తున ర్యాలీలు నిర్వహిస్తామన్నారు, వడ్డెర సంఘం ఉపాధ్యక్షులుగా సూర నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా మెతుకూరి తిరుపతి, ఒల్లెపు చిన్న కనకయ్య, పెద్ద రంగయ్య, సురపరచరాములు, సూర రాము, సుర రాజశేఖర్ , ఒల్లెపు శ్రీనివాస్, వల్లెపు కృష్ణ, సుర రాజనర్స్, పోలేపు దేవరాజు, ఒల్లెపు రమేష్, ఒల్లెపు తిరుపతి, సంఘ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్నటువంటి వడ్డెర కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుట్రలకు తెరలేపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

## బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) కేంద్ర కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సమావేశానికి బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న నవరత్న సంస్థలలో సింగరేణి సంస్థ ప్రభుత్వ రంగ సంస్థగా నిలిచిందన్నారు.136 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ మనుగడపై రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలకు, గత ప్రభుత్వం మాదిరిగానే వ్యవహరించే పద్ధతిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేయడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు.జెన్కో పేరుతో ప్రైవేట్ సంస్థలకు మణుగూరు పీకే ఓసీ-2,డిప్ ఎక్స్‌టెన్షన్ బొగ్గు గనులను అప్పగించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు.సింగరేణి సంస్థను బలహీన పరిచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరిత నిర్ణయాలు తీసుకుంటోందని, సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు.మణుగూరు ఏరియాలో పీకే ఓసీ-2 డీప్ సైడ్ (ఎక్స్‌టెన్షన్) బొగ్గు బ్లాక్ విషయంలో సింగరేణిని పక్కనపెట్టి జెన్కోను ముందుపెట్టి ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేయడం సింగరేణి మనుగడపైనే జరుగనున్న ప్రత్యక్ష దాడిగా బిఎంఎస్ అభివర్ణిస్తోందని తెలిపారు.గతంలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్‌ను జెన్కో పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించడం వల్ల సింగరేణికి వేలకోట్లు రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిన విషయం కార్మికులకు తెలిసిందేనని గుర్తు చేశారు.అదే విధానాన్ని ఇప్పుడు మణుగూరులో పీకే ఓసి-2,డిప్ సైడ్ ఎక్స్ టెన్షన్ కోల్ బ్లాక్‌పై కూడా అమలు చేయాలనే ప్రయత్నించడం ద్వారా కార్మికుల ఉపాధిని, సంస్థ భవిష్యత్తును రాష్ట్ర ప్రజల ఆస్తిని తాకట్టు పెట్టడమేనని బిఎంఎస్ స్పష్టం చేస్తుందన్నారు.గత 3 నెలల క్రితం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్వయంగా నిర్వహించిన ప్రెస్ మీట్లో సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనకపోతే సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడు తుందని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు.గత ప్రభుత్వం కావాలని సింగరేణిని వేలంపాటల నుంచి దూరం పెట్టిందని విమర్శిస్తూ, సింగరేణికి వేలంపాటలలో పాల్గొనే అనుమతి ఇస్తామని స్పష్టంగా ప్రకటించారని తెలిపారు.ఏఐటియుసి గుర్తింపు కార్మిక సంఘం, ఐఎన్‌టీయూసీ ప్రాతినిధ్య సంఘం, సీఎంఓఎఐ అధికారుల సంఘం, సింగరేణి యాజమాన్యం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కూడా వేలంపాట ద్వారానే బొగ్గు గనులు సాధిస్తే సింగరేణి సంస్థ లాభసాటిగా కొనసాగుతుందని తేల్చి చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు.ఆర్జీ-1ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రెజరర్ గంగిశెట్టి నరసింహులు,జాయింట్ సెక్రెటరీ ఎల్లావుల కోటయ్య,ఆర్గనైజింగ్ సెక్రెటరీ మేడ రామమూర్తి, పిట్ కార్యదర్శి తుమ్మ బంగారి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు వార్డ్ మెంబర్లకు సన్మానం

**గంభీరావుపేట డిసెంబర్ 21 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదర్శ మున్నూరు కాపు యువజన సంఘం అధ్యక్షులు అక్క పెల్లి బాలయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఆదర్శ మున్నూరు కాపు సంఘ భవనంలో ఇటీవల గ్రామ



పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు వార్డు మెంబర్లు సుంకరి ప్రశాంత్ ,నేతి కుంట వరలక్ష్మి, యాదగిరి అక్కపెల్లి శిరీష నాగరాజు ,అక్క పెల్లి లత బాలయ్య ,లను శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తామని తమకు సహాయ సహకారాలు యువజన సభ్యులు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచికి ఘన సన్మానం

**రాయికల్ డిసెంబర్ 21(జనం సాక్షి ):**రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన ఎంబారి గౌతమి-వెంకటేష్ మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచిగా గెలుపొందారు. అలాగే రాయికల్ మండల సర్పంచుల ఫోరం సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఎంబారి గౌతమి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ ,అల్లీపూర్ జెడ్పిహెచ్ఎస్ 2000 సంవత్సరం బ్యాచ్ మిత్రులు వారికి జ్ఞాపిక, శాలువాతో ఘనమైన సత్కారాన్ని అందించారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని వారు కోరారు. సర్పంచ్ గౌతమి మాట్లాడుతూ... అల్లీపూర్ గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంబారి వెంకటేష్ చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# ధ్యానమే ఆరోగ్య వికసితానికి మార్గం

## ఎన్‌వైపీ రాష్ట్ర అధ్యక్షులు యాదవరాజు




**గోదావరిఖని, జనంసాక్షి :** అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్టీపీసీలోని విశ్వభారతి విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం ధ్యాన దినోత్సవాన్ని విద్యార్థిని,విద్యార్థులు వ్యవస్థాపక అధ్య క్షులు బంధారపు యాదగిరిగౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.పాఠశాల ప్రిన్సిపల్ ప్రవీణ్‌కుమార్, నవోదయ ప్రిన్సిపల్ తిరుపతిగౌడ్, పాఠశాల సిబ్బంది ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అంతర్ రహస్యం దాని లాభనష్టాలు,మానసిక వికాసానికి..ఆరోగ్యానికి ధ్యానం ఏ విధంగా దోహదపడుతుంది అనే అంశాలను వివరించారు.ముఖ్యంగా సమాజంలో నేడు ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలు ఎన్నో ఉన్నాయని యాదవరాజు తెలిపారు.మానసిక సమస్యలు,శారీరక సమస్యలు ఉన్నాయని,వీటి అన్నింటిని నిర్మూలించి ఆరోగ్యవంతమైన స్వచ్ఛమైన శాంతియుత,ఆరోగ్య జీవనం గడపాలంటే ధ్యానం, యోగ ఈ రెండిటి వలన సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందగలు గుతారన్నారు. అదేవిధంగా చెడు అలవాట్లకు దూరంగా ఉంటే ఇంకా చాలా మంచిదన్నారు. ఆహారపు అలవాట్లు, మంచినీరు, మంచి పదార్థాలు, మంచి వాతావరణాన్ని అలవర్చుకొని మానవులు జీవించిన ఎడల ఎప్పుడూ కూడా సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని యాదవరాజు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరించిన పాఠశాల యాజమాన్యానికి యాదవరాజు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# సింగరేణి కీర్తిప్రతిష్టలను దెబ్బ తీస్తున్నారు

## గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో కొంతమంది అధికారులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండటంతో లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థ కీర్తిప్రతిష్టలను దెబ్బతీస్తూ, సంస్థను భ్రష్టు పట్టిస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య యాజమాన్యం తీరుపై ఒక మండిపడ్డారు.సింగరేణిలో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో రిటైర్డ్ కార్మికులకు 34శాతం లాభాల్లో వాటా డిసెంబర్ 18న,డిసెంబర్ 23న పీఎల్ఆర్ బోనస్ (దీపావళి బోనస్) ఇవ్వడానికి డిసెంబర్ 16న యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందని తెలిపారు.ఈ సర్క్యులర్‌లో రిటైర్డ్ కార్మికులు కంపెనీ క్వార్టర్ ఖాళీ చేయాలని నిబంధన విధించారని పేర్కొన్నారు.ఈ నిబంధన సింగరేణిలో లేదని..ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణిం చారు.సింగరేణిలో రిటైర్డ్ కార్మికుడు క్వార్టర్ ఖాళీ చేయకపోతే సర్వీస్ గ్రాట్యుటీని మాత్రమే నిలిపివేసి మిగతా టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లించిన ఆనవాయితీ ఉందని ఆయన గుర్తు చేశారు. సింగరేణిలో ప్రస్తుతం కొందరు అధికారులు అనుసరిస్తున్న వ్యవహార శైలిచూస్తే కొత్త నిబంధనలను గుర్తింపు సంఘంతో చర్చించకుండా ఏకపక్షంగా సర్క్యులర్ లను జారీ చేసి రిటైర్డ్ కార్మికులకు క్వార్టర్ ఖాళీ చేస్తేనే లాభాల్లో వాటా..దీపావళి బోనస్ చెల్లిస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని యాజమాన్యంపై మండిపడ్డారు.గుర్తింపు సంఘం ఏఐటియుసిగా ఇట్టి సర్క్యులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ సంస్థల నుండి సింగరేణికి రావాల్సిన రూ.40వేల కోట్లకు పైగా బకాయిలను మాత్రం రాబట్టడంలో అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు. సింగరేణి పరిసర ప్రాంతాల్లో ఉన్న వారికి ఖర్చు పెట్టి కోట్లాది రూపాయలు సంస్థలో లేని జిల్లాలో ఖర్చుపెడుతూ సంస్థ సొమ్మును దుబారా చేస్తున్న యాజమాన్యం సింగరేణిలో సంప్రదాయంగా వస్తున్న పండుగ ఆవిర్భావ దినోత్సవం కోసం కార్మికులు ప్రతి సంవత్సరం కుటుంబ సభ్యులతో వారి ఏరియాలలో సింగరేణి అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని,ఈ సంవత్సరం సింగరేణి అవతరణ దినోత్సవ పండుగకు మాత్రం సంస్థలో పైసలు లేవని ఏరియా జిఎం కార్యాలయంలో మాత్రమే సింగరేణి సంస్థ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందని సీతారామయ్య పేర్కొన్నారు.సంస భవిష్యత్తు నిర్వీర్యం చేయడానికి పూనుకున్నారని భవిష్యత్తులో అధికారులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.



## కార్మికుల సమస్యలపై చర్చించిన ఐఎఫ్‌టీయూ ఆల్ ఇండియా జనరల్ కౌన్సిల్

**గోదావరిఖని, జనంసాక్షి :** డిసెంబర్ 20, 21వ తేదీలలో బీహార్ రాష్ట్రం కేహల్గామ్‌లో ఐఎఫ్‌టీయు జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ అపర్ణ అధ్యక్షతన జరిగిన ఐఎఫ్‌టీయు జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలకు హాజరైన ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాస్ మాట్లాడుతూ జనరల్ కౌన్సిల్లో సింగరేణి, ఎన్‌టీపీసీ పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై కేజీబీవి, నిర్మాణరంగం,మోటార్,ఇతర కార్మిక రంగాల కార్మికుల ఎదుట సమస్యలపై చర్చించడం భవిష్యత్తు కర్తవ్యాలని రూపొందించుకోవడం కార్యకలాపాల రిపోర్టుపై సమీక్ష చేసుకోవడం జరిగిందనీ.దేశంలో అన్ని రంగాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతన 30 వేలు ఇవ్వాలని ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి, ఎన్‌టిపిసి,ఇతర రంగాల కార్మికులు దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటాలు నిర్వహించాలని ఆ క్రమంలో ఈ జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియ చేశారు.ఈ జనరల్ కౌన్సిలకు 14 రాష్ట్రాల నుండి 250 మంది ప్రతినిధులు హాజరయ్యారు.రెండు రోజులపాటు అనేక అంశాలపై కార్మికుల సమస్యలపై నాలుగు లేబర్



కోడ్‌లపై, నూతన చట్టాలపై, చట్ట సవరణలపై చర్చించి రేపు బిజెపి ప్రభుత్వం మానవజాతి అననానికి,కార్పోరేట్ శక్తుల పెంపుకే కృషి చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కార్మిక కర్షక మేధావులతో ఐక్య ఉద్యమాలు చేయాలని బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ జనరల్ కౌన్సిల్‌లో ఐఎఫ్‌టీయు జాతీయ ఉపాధ్యక్షులు పి.ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావు, పుల్వెందర్‌సింగ్, ఎం.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు ఏ.వెంకన్న, ఈ.నరేష్, 250 మంది డెలిగేషన్ పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ కండువా కప్పుకున్న దుంపేట సర్పంచి రమేష్



**కథలాపూర్, డిసెంబర్21,(జనం సాక్షి)** కథలాపూర్ మండలం లోని దుంపేట గ్రామ సర్పంచ్ మల్యాల రమేష్, ఉపసర్పంచ్ లు ఆదివారం రోజున కరీంనగర్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీఆరెస్ పార్టీ నుండి బీజేపీ పార్టీ లో చేరారు. ఈ సందరరేగా వారికి పార్టీ కండువాలు వేసి,శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని రమేష్ తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పిటిసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ కథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,గాంధారి శ్రీనివాస్,రాచమడుగు వెంకటేశ్వర్రావు,రవీందర్ రెడ్డి, మల్లయ్య,దండిక లింగం, చెన్నవనేని రాజేందర్, నూకల అజయ్, ఆకుల శ్రీకాంత్, చంద్రశేఖర్, దొప్పల సతీష్, యాటకార్ల నవీన్,వంశీ, రాజు,సుద్దాల పవన్,ఔట్ల సాగర్,దుబ్బాకరంజిత్, శివసేన, హిందూ యువసేన సభ్యులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 21 (జనం సాక్షి):** హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వార్డు అధ్యక్షులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు,పిఏసిఎస్ మాజీ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు టంగుటూరు రాజకుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోల్నేనేని సత్యానారాయణ రావు, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## బోయినపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఎంపిక



**బోయిన్ పల్లి డిసెంబర్ 21 (జనం సాక్షి)**ఇటీవల రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికలు జరగగా బోయిన్ పల్లి మండల నూతన సర్పంచులు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా బోయినపల్లి సర్పంచ్ నల్లమోహన్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కౌడగానీ వెంకటేష్, సహాయ కార్యదర్శిగా కట్ట గోవర్ధన్, కోశాధికారి జంగం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా కొప్పుల లావణ్య, సుద్దాల మధు, ఇల్లందుల రాజేశం, చింతలపల్లి కవిత, ఇరువాలా సంధ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నూతన ఉపసర్పంచి వార్డు సభ్యులను సన్మానించిన గ్రామస్తులు

**ముస్తాబాద్ డిసెంబర్ 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం మోహినీ కుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి లక్ష్మీపతి గారి ఆద్వర్యంలో ఉప సర్పంచ్ మోతే బాలరాజ్ గౌడ్ కు ఘనంగా సన్మానం.ఉప సర్పంచ్ మోతేబాల్ రాజు గౌడ్, వార్డు మెంబర్లు, రుద్రోజు నరసింహ చారి, మినుప సుమన్, మినప సంపతి, బొలమేని వెంకటమ్మ. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మెరుగు యాదగిరి గౌడ్, మాజీ సర్పంచ్ వస్త్రాల రాజమౌళి, మంద కిషన్, రుద్రోజు గౌడ్, మెరుగు లింగం, వారాల దేవయ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల పండుగ



బోధన్, డిసెంబర్ 21 ( జనంసాక్షి ) : నిజామాబాద్ నగరంలో ఆదివారం బో నాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని శివాజీ నగర్ కాలనీలో మహిళలు పెద్ద ఎత్తున బోనాలు తీసుకొని పోచమ్మ మందిరం చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని ప్రపంచం మొత్తం ప్రశాంతంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆడపడుచులు ఎంతో అందంగా అలంకరించిన బోనాలతో అమ్మవారి ఆలయంకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న తర్వాత తమ ఇంటికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంగరు సుమలత సాయినితిన్, సంధ్య, సుధా, వర్షిణి, సౌమ్యతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజీ పట్టబద్రులు పంచాయతీ ఎన్నికల్లో విజయం



**ముస్తాబాద్ డిసెంబర్ 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రం లోని పంచాయతీ ఎన్నికల్లో పీజీ చదివిన ,యువకులు రాజకీయా ల్లోని సత్తా చాటాలని ఒక పట్టు దలతో కృషి చేశారు, సాధించడం విశేషం పీజీ పట్టభద్రులు నామ పూర్ గ్రామ నూతన సర్పంచిగా మాదాస్ అనిల్ 692, ఓట్ల ఆధిక్యతతో, బందనకల్ యువ నాయకుడు ,సామాజిక సేవ కార్యకర్తగా పేరున్న నాయ కుడు, బదనకల్ సర్పంచ్ గా చిగురు నరేష్ 266 ఓట్ల ఆధిక్య తతో సర్పంచిగా గెలిచారు, గ్రామంలో సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులదృష్టికితీసుకువెళ్లిపరిష్కరిస్తామని అంటున్నారు

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు పొందిన నాయకులు



**గోదావరిఖని, జనంసాక్షి:**భారతీయ దళిత్ సాహిత్య అకాడమీ వారి సౌజన్యం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫెలోషిప్ జాతియ అవార్డును ఈ నెల 12 ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో మన రామగుండం ప్రాంత నాయకులకు అయినా గడ్డం నారాయణ, కడమండ శ్రీహరి ఈ అవార్డులు మాకు రావడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీతలు తెలిపారు, ఈ అవార్డు గ్రహీతలను ఈరోజు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గడ్డం నారాయణ కడమండ శ్రీహరి వీరిని ఘనంగా టీం, జన విజ్ఞాన పరిషత్, మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు మాల%శీ% మధు మల్లేశం అధ్యక్షతన ఘనంగా ఆత్మీయ సన్మానము జరిగింది, కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మన మాల జాతి హక్కుల పరిరక్షణకై పోరాటం చేయుటకు సిద్ధంగా ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మర్రి ఐలయ్య జనరల్ సెక్రెటరీ మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు, జూపాక పోశం, అలాగే టీం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్, వర్కింగ్ ప్రెసిడెంట్ అందుగుల రాజేశం, మాల సంఘం సమన్వకర్త నంది నరేష్, కార్మిక నాయకులు దేవ వెంకటేశం, మాదాసి రామ్మూర్తి, మరియు మాల సంఘం సీనియర్ నాయకులు పిట్టల వెంకటి, ఎరుకల లింగమూర్తి, నూకల మొండి, బుర్రి శ్యామ్, లక్ష్మణ్, నంది నాగేశ్వరరావు, భీమవరపు కోటేశ్వరరావు, కత్తెర మల్లా రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు, రౌతు రమేష్, అందుగుల లింగయ్య, దాసరి కిష్టయ్య, దాసరి రామస్వామి, దాసరి రమేష్, జక్కుల నారాయణ, బడికల కృష? వీరితోపాటు సన్మాన కార్యక్రమంలో మహిళలు మరియు మాల సంఘం సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వీణవంక డిసెంబర్ 21 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.జన్మదిన వేడుకలు నిర్వహించారు.వీణవంక మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఇంకా మరిన్ని జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్రప్రసాద్,జడల రమేష్, మ్యాడగొని తిరుపతి గౌడ్,మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి,రాయిశెట్టి లత శ్రీనివాస్, తాళ్లపల్లి మహేష్,భానుచందర్, ఎండి యాసీన్,నీల శ్రీకాంత్,బిక్షపతి,ఆయా గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కలిసిన సునీల్ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** కరీంనగర్ లోని కేంద్ర హెూమ్ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ నివారి నివాసంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల తరువాత వారిని మర్యాద పూర్వకంగా బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కలిశారు. వారి వెంట కమాన్ పూర్ మండల బీజేపీ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము, మట్ట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్ పునరుద్ధరించాలని

### అఖిలభారత ఐక్య సంఘం ఆధ్వర్యంలో దీక్ష



ఎడపల్లి, డిసెంబర్ 21 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ ను పునరుద్ధరించాలని కోరుతూ ఆదివారం అఖిలభారత ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఈ సందరరేగా అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ, నైజాం సర్కారు మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రైల్వే స్టేషన్ అంబం, ఏఆర్పి క్యాంపు, బ్రాహ్మణపల్లి, మంగల్ పాడు, ఎడపల్లి, ధర్మారం గ్రామాలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఇక్కడ నుండే అనేకమంది ప్రయాణికులు మహారాష్ట్ర, హైదరాబాద్ వెళ్తారని అయితే ప్రస్తుతం దూర ప్రాంతాలకు వెళ్లి ఎదుకు నాన్న ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎడపల్లి రైల్వే స్టేషన్ పునరుద్ధరించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కోరినప్పటికీ లాభం లేకుండా పోయిందన్నారు. ఈ విషయంలో జిల్లా ఎంపీ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని గుమ్ముల గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర నాయకుడు పుట్టి నడిపి నాగన్న, డివిజన్ నాయకులు శ్రీపతి మల్లేష్, రవి, సుదర్శన్ కొండ్ర లక్ష్మణ్, సిద్ధ పోశెట్టితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని కోర్టు ప్రాంగణంలో ఆదివారం జాతీయ లోక్ అధాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సీనియర్ సివిల్ జడ్జీ వి భవానీ మాట్లాడుతూ.. రాజమార్గం లో పలు కేసులను పరిష్కారం అయతె కోర్టుల కు భారం తగ్గి తీవ్ర మైన నేరాలు సత్వరం పరిష్కారి చవచ్చుని, క్షణికావేశంలో చేసిన నేరాలకు జరిమానాలు, రాజీ ద్వార పరిష్కారం దొరుకు తాయి అన్నారు. సివిల్ కేసులలో రాజీ చేసుకున్న సందర్బంలో కోర్టు ఫీజులు తిరిగి ఇవ్వబ డుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ శ్రీ మత ఏ సుదా రాణి, ఎపిపి సందీప్ రెడ్డి, బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు కె రఘోతం రెడ్డి,లోక్ అధాలత్ సభ్యులు కటుకం శ్రీనివాస్,డి.విజయ్ కమార్,కనుకుంట్ల స్వామి, న్యాయ వాదులు శశిభూషణ్ కాచె,కె వ్యాస్ కుమార్, సిరివెన్నెల ,గోదావరిఖని 2వ పట్టణ సీ.ఐ.ప్రసాద్రావు, మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ ఎస్ఐ లు, దేగ వివిద బ్యాంకుల అధికారులు, కక్షి దారులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ లతో సమ న్యాయం

## జడ్జి దుర్గం గణేశ్



**సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి)** : లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య,, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్ , రాజేంద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ, మదూరి పృథ్వీ, రాహుల్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా ఆదరించినందుకు గట్టేపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు



**సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి) :** మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నాపై నమ్మకంతో నన్ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించిన గట్టేపల్లి గ్రామ అన్ని వర్గాల ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని భారీ మెజార్టీతో సర్పంచిగా గెలిచిన గుండేటి దేవేందర్ స్పష్టం చేశారు. ఆదివారం గుండేటి దేవేందర్ మాట్లాడుతూ తనను ఓడించడానికి సర్వ శక్తులు ప్రయత్నించిన ప్రజలందరూ నా వైపే మొగ్గుచూపి నా ప్రత్యర్థులను చిత్తుచేసి నన్ను ఆదరించడం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. నేడు జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గట్టేపల్లి గ్రామానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు హాజరుకావాలని సర్పంచిగా గెలుపొందిన గుండేటి దేవేందర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గట్టేపల్లి గ్రామాన్ని అందరి సహకారాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని దేవేందర్ హామీ ఇచ్చారు. తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా గుండేటి దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మండలంలోని సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం



సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి) : రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం జరగనుంది. మండలంలోని 27 గ్రామపంచాయతీ సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 10 గంటలకు ప్రత్యేక అధికారులచే సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేసిన అనంతరం పదవి బాధ్యతలను చేపట్టనున్నారు. మండలంలోని 27 గ్రామ సర్పంచులు నేడు ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నారు.

## రైస్ మిల్ ఆపరేటర్స్, బర్ధన్ రిపేర్, వాచ్ మెన్, దినసరి,కార్మికుల వేతనాలు,కూలీ రేట్లు పెంచాలి



**జమ్మికుంట, డిసెంబర్ 21 (జనం సాక్షి):** రైస్ మిల్ ఆపరేటర్స్ %డ% ఆల్ వర్కర్స్ యూనియన్ జమ్మికుంట మండల కమిటీ సమావేశం అడెపు రాజనర్సు అధ్యక్షతన ఆదివారం పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వ హించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హాజరై మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులో పనిచేస్తున్న, కార్మికులకు వేతనాలు, కూలీ రేట్లు పెంచాలని,ఆయన డిమాండ్ చేశారు.జమ్మికుంట పట్టణ కేంద్రంలో రా రైస్,పారాబైల్డ్ తదితర మిల్లులో పనిచేస్తున్న వివిధ కేటగిరీల కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మిల్లర్స్ యజమాన్యం యూనియన్ ప్రతినిధులు, కార్మిక సంఘం నాయకులతో,చర్చించి నూతన వేతన అగ్రిమెంట్ చేసేదని గత 11నెలలు గడిచిపోయినప్పటికీ కార్మికులకు వేతనాలు,కూలి రేట్లు పెంచకుండా దాటవేత ధోరణి యజమాన్యాలు ప్రదర్శిస్తున్నారని వెంటనే నూతన వేతన ఒప్పందం చేయాలని లేదంటే దశల వారి ఆందోళనకార్యక్రమాలు చేపడతామని మిల్లర్స్ యాజమాన్యాలను ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమం లోయూనియన్ మండల అధ్యక్షులు బహిరంగ సమ్మయ్య,కార్యదర్శి గడ్డం శోభన్,కమిటీ సభ్యులు కన్నం సదానందం,కుసుమ రవి, రాచపల్లి వెంకటేష్, ప్రసాద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేటిసర్పంచ్‌ల ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రత్యేక అధికారుల ఏర్పాటు

**- ప్రమాణ స్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు!**

**- ఎంపీడీవో దివ్యదర్శన్ రావు**



సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి) : మండలంలోని, 27 గ్రామపంచాయతీ లలో ఎన్నికైన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డుసభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు, ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి మండలంలో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో దివ్య దర్శన్ రావు తెలిపారు. మండలంలోని అల్లిపూర్ గ్రామానికి పంచాయతీరాజ్ పిఆర్ సచిన్, భూపతిపూర్ గ్రామానికి అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎన్ వెంకటేశ్వర్లు, బొంతకుంటపల్లి గ్రామానికి ఏపీవో మల్లేశ్వరి, చిన్నబొంకూర్ గ్రామానికి పవన్ కుమార్ పంచాయతీరాజ్ ఏఈ, దేవునిపల్లి గ్రామానికి ఆర్ ఐ వినోద్, చిన్నకల్వల గ్రామానికి కుమారస్వామి, దుబ్బ పల్లి గ్రామానికి ఏఈఈ స్వాతి, గర్రెపల్లి గ్రామానికి ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, గట్టపల్లి గ్రామానికి అన్నపూర్ణ, గొల్లపల్లి గ్రామానికి నాయబ్ తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్, అయిత్ రాజ్ పల్లి గ్రామానికి మహేష్, కదంబపూర్ గ్రామానికి భార్గవి, కందునూరు పల్లి గ్రామానికి ఏవో పైడితల్లి, నీరుకుల్ల గ్రామానికి రాజకుమార్, రాముని పల్లి గ్రామానికి ఫక్రుద్దీన్, రేగడి మద్దికుంట గ్రామానికి పశు వైద్యులు రఘుపతి రెడ్డి, సాంబయ్య పల్లి గ్రామానికి పరశురాములు, సుద్దాల గ్రామానికి ఎంపీ ఓ సమ్మిరెడ్డి, తోగర్రాయి గ్రామానికి లింగయ్య, మంచరామి గ్రామానికి సూర్యతేజ, మియాపూర్ గ్రామానికి మనీ మారుతి రాజు, నారాయణ రావు పల్లి గ్రామానికి సమ్మయ్య, నారాయణపూర్ గ్రామానికి సురేష్, నరసయ్య పల్లి గ్రామానికి నవ్య, కనుకుల గ్రామానికి ఎంఈఓ రాజయ్య, కాట్నపల్లి గ్రామానికి తహసిల్దార్ బషీరుద్దీన్, కొ దురుపాక గ్రామానికి శ్రీకాంత్ లను ప్రత్యేక అధికారులుగా నియామకం చేసినట్లు ఎంపీడీవో దివ్యదర్శన్ రావు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ అనంతరం పదవి బాధ్యతలను అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు.

# ఎన్నికల హామీలను నెరవేరుస్తా



**సుల్తానాబాద్,డిసెంబర్ 21(జనంసాక్షి) :** ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని మంచరామి గ్రామ సర్పంచిగా భారీ మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి ఉప్పు లక్ష్మి స్పష్టం చేశారు.ఆదివారం మంచిరామి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లక్ష్మీ పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా 50 వేల సొంత డబ్బులు, వెచ్చించి, వాగులో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి నీటి సరఫరాను ప్రారంభించారు. అంతేకాకుండా మంచరామి నుంచి కనుకుల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి ఇంటింటికి వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించారు. సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. మంచిరామి సర్పంచ్‌గా తనను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని ఉప్పు లక్ష్మి తెలిపారు.

## పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు భారతీయ జనతా పార్టీ సన్మానం

**గంభీరావుపేట డిసెంబర్ 21 (జనం సాక్షి):**భారతీయ జనతా పార్టీ గంభీరావుపేట మండలం లోని అన్ని గ్రామాలలో పోటీ చేసిన గెలిచిన సర్పంచ్ లను ఉప సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు ను పోటీ చేసిన వారందరిని గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి మండల ఇంచార్జ్ ఆడెపు రవీందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడుతూ భారత దేశ ఐక్యమత్యమును గురించి వివరించి పార్టీ లో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని నాయకులకు దిశా నిర్దేశం చేశారు మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ఇదే సూర్తేని ఐక్యతను కొనసాగిస్తూ రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎలక్షన్లలో కలిసికట్టుగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కంకణ బద్ధులై క ృషి చేయాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ గ్రామ సర్పంచ్ బండ సుకన్య దేవయ్య నాగంపేట రాజిరెడ్డి పొన్నాలపల్లి పొన్నాల మహేష్ మరియు కొత్తపల్లి ఉప సర్పంచ్ ప్రియాంక శ్రావణ్ యాదవ్ వార్డు మెంబర్లు గంభీరావుపేట దేవసాని క ృష? ముస్తఫా నగర్ క ృష? కాంత్ , దివ్య గోరింటాల ప్రత్యూష మహేందర్ కొమ్మిరిశెట్టి రాజు భాషవేణి ఉమా సత్యనారాయణ గజ సింగవరం సంతోష్ చారి మల్లుపల్లి రేవతి పరశురాములు సముద్రా లింగాపూర్ మహేష్ యాదవ్ నాగపేట రంగు దేవరాజు దండు పరశురాములు కోల మల్లేశం పొన్నలపల్లి భవిష్య నరేష్ ముచ్చర్ల రాకేష్ నవీన్ క ృష? తిరుపతి కొత్తపల్లి మధు సంతోషి శ్రీనివాస్ బాలమణి గోపాల్, రాజుపేట ముడికే దేవవ్వ నర్మల ఓరుగంటి నర్సింలు నాయకులు మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులురాజిరెడ్డి కిషన్ రావు లక్ష్మణ్ ఎలేందర్ మోహన్ బిద్ది నర్సింలు నాయకులు పాల్గొన్నారు.



## చెల్పూర్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- అమెరికా డాక్టర్ దామోదర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**



**హుజూరాబాద్, డిసెంబర్ 21 (జనం సాక్షి) :** హుజూరాబాద్ మండలం చెల్పూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ నేరెళ్ల దామోదర్ అమెరికాలో వైద్య వ ృత్తిలో కొనసాగుతున్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం చెల్పూర్ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ దామోదర్ మాట్లాడుతూ...ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెల్పూర్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి చక్కని స్పందన లభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్?రెడ్డి, వైద్యులు ఐఎంఎ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మల్లికార్జున్, వైద్య సిబ్బంది, గ్రామంలోని పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు గల్ఫ్ వలసలపై అవగాహన సదస్సు

**చట్టపరమైన అవగాహన,**
**ఫిర్యాదు పరిష్కార మార్గాలపై చర్చ**



**మల్లాపూర్, డిసెంబర్21 (జలంసాక్షి)**
మండల కేంద్రం 'రైతు వేదిక' లో ఈనెల 24న ఉదయం 11 నుండి సాయంత్రం 4.30 వరకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులకు గల్ఫ్ వలసలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా ఎన్నికైన గ్రామ పంచాయతి సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో సహా, గల్ఫ్ వలస నేపథ్యం కలిగిన మాజీ ప్రజా ప్రతినిధులు, ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొంటారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే ముందు మోసాలకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విదేశాల్లో పనిచేసే సమయం లో ఎదురయ్యే పరిస్థితులు, అక్కడి చట్టాలు, సంస్కృతి, భద్రతా నిబంధనలు, వేతన ఒప్పంద వివరాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై ఈ శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పిస్తామని స్వదేశ్ తెలిపారు. వివిధ దేశాలలో పనిచేసి తెలంగాణ రాష్ట్రానికి వాపస్ వచ్చి, ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన రిటనీ ఎన్నారె _లు తమ అనుభవాలను గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని ఆయన కోరారు. యూనియన్ నాయకులు సాయిండ్ల రాజారెడ్డి, కోశాధికారి నల్లాల జైపాల్, కోఆర్డినేటర్ దామోదర్ కోరారు.

# ముగిసిన క్రీడా పోటీలు..

దోహదపడుతాయని తెలిపారు. మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, ప్రతి విద్యార్థి స్పోర్టివ్ గా ఆడాలని తెలిపారు. మైనారిటీ గురుకులాల డి.ఐ.ఓ ఎం.డి సుభాన్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన వంటి మంచి లక్షణాలను అభివృద్ధి చేస్తాయి. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. అందువల్ల ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో క్రీడలకు సమయం కేటాయించి, ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి సూచించారు. ఉమ్మడి జిల్లా మైనారిటీ గురుకులాల సమన్వయకర్త విమల రెడ్డి మాట్లాడుతూ మానసికంగా క్రీడలు మనకు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సహనం నేర్పుతాయి. విజయం?పరాజయాలను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, తదితర పోటీలు నిర్వహించబడిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి విజిలెన్సు అధికారులు అక్రమ్ పాషా , ఇంతియాజ్ , ప్రిన్సిపాళ్లు పిడిశెట్టి సంపత్, పి.చంద్రమోహన్ ,కుమారస్వామి , అకాడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ మిరాజ్ , మరియు డిప్యూటీ వార్డెన్స్, పీడీలు పి.ఈ .టి లు పాల్గొన్నారు.

# ఎడపల్లి, బోధన్ మండలాలలో కొలువు తీరనున్న నూతన సర్పంచులు

**ప్రమాణం చేయించనున్న ప్రత్యేక అధికారులు**

**బోధన్, ఎడపల్లి, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**
ఎడపల్లి మండలంలోని 17 గ్రామపంచాయతీలు, బోధన్ మండలంలోని 26 గ్రామపంచాయతీలు, సాలూర మండలంలోని 12 గ్రామపంచాయతీలకు గాను సోమవారం నూతన సర్పంచులు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు వీరికి ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారాన్ని చేయించనున్నారు. ఎంతో ఆర్భాటంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న సర్పంచులకు గ్రామాల్లోని సమస్యలు స్వాగతం పలకడం మాత్రం ఖాయం.

## యూరియా యాప్ బుకింగ్ వద్దు"

**సోసైటి,డీలర్ల ద్వారా నే యూరియా సరఫరా చేయాలి..**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము..**



**జమ్మికుంట, డిసెంబర్ 21 (జనంసాక్షి) :**
రబీ సీజన్ డిసెంబర్ 20 తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమే ఈ ఆలోచనను ఉపసంహరించు కోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము డిమాండ్ చేశారు. ఆదివారం రోజు ఇల్లందకుంట మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ రైతులకు ఇబ్బందికరంగా మారే యూరియా బుకింగ్ యాప్ ను వెంటనే రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ యాప్ ద్వారా చదువు రాని,స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పోందడం కష్టం అవుతుంది అని అన్నారు. పంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్ల ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో లాగా సోసైటి లు, డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యాప్ ద్వారా రైతాంగాన్ని విస్మరించడానికి దీనిని తీసుకొస్తున్నారని ,పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని వారు కోరారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు.



# మంథని అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీధర్ బాబు

**మానేరు నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.203 కోట్ల నిధులు మంజూరు**

**మంత్రి దుద్దిల్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మూడు గ్రామాల ప్రజలు**

మంథని, (జనంసాక్షి) :
మంథని నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలుపుతున్న మంథని అభివృద్ధి ప్రదాత మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అని మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, సింగల్ విండో మాజీ డైరెక్టర్ రావికంటి సతీష్, మాజీ వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్ రెడ్డి, ఆరింద కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఊట్ల అనిల్ రెడ్డిలు పేర్కొన్నారు. మంథని, మల్హార్ మధ్య గల మానేరు నది పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, అప్రోచ్ రోడ్డుకు రూ.203 కోట్ల నిధులు మంజూరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం వెంకటాపూర్,మల్లారం, అరెంద గ్రామాల ప్రజలు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మంథని మండలములోని ఆరెంద మీదుగా దామెరకుంట వరకు 1.120 మీటర్ల పొడవు 13 మీటర్ల వెడల్పుతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, ఆరెంద, మల్లారం, వెంకటాపూర్ నుండి బ్రిడ్జి వరకు అటు సైడు దామేరకుంట రోడ్డు వరకు 9.530 మీటర్ల అప్రోచ్ రోడ్డుకు 203 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖ నుండి మంజూరు చేయడం జరిగిందనీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రజలు మానేరు బ్రిడ్జి దాటి ఇతర జిల్లాలకు, నదిపై ఆరెంద మీదుగా దామెరకుంట వరకు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి, మంత్రి శ్రీధర్ బాబు మన మారుమూల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరిముళ్ల రామ్మోహన్ (ఇన్కమ్ టాక్స్ కన్సల్టెంట్) వారి సహకారంతో మంథని పట్టణం లోని శ్రీపాద కాలనీ చెందిన నిరుపేద లక్ష్మి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఆదివారం పంపిణీ చేశారు. రామ్మోహన్ తండ్రి సిరిముళ్ల చంద్రమౌళి 14 వర్ధంతి సందర్భంగా నిరుపేదలకు సహాయం చేయాలని ఉద్దేశంతో ఒక నిరుపేద కుటుంబానికి సహాయం చేయడం జరిగింది. శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.**



# మృతుడి కుటుంబానికి బియ్యం వితరణ..

**గంభీరావుపేట డిసెంబర్ 21 (జనంసాక్షి);**
గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మిట్టపల్లి రాజు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.. నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని వాట్సప్ స్టేటస్ పెట్టుకోగా... ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన వినీల్ రావు మానవత దృక్పథంతో స్పందించి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపించారు. అట్టి బియ్యాన్ని ఆదివారం మృతుడి కుటుంబానికి ఎడబోయిన రాజు మిత్రులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో మహానంది అవార్డు గ్రహీత బొంగు మల్లేశం యాదవ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, అధికార ప్రతినిధి మల్యాల రాజ్ వీరు, నాయకులు టేకుమల్ల ప్రవీణ్ గుండెల్లి దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా అయ్యప్ప స్వామి పడి పూజ

**బోయిన్ పల్లి డిసెంబర్ 21 (జనంసాక్షి)**
బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన జోగినపల్లి వెంకటేశ్వర్ రావు నీరజ దంపతుల ఇంట్లో జిందం సుకుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి పడి పూజ ఆదివారం కన్నుల పండువగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి దీక్ష స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గణపతి నవగ్రహ, సుబ్రమణ్య స్వామి, గౌరి పూజ అనంతరం అయ్యప్ప స్వామి పంచామృత అభిషేకం నిర్వహించారు. గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమ ము చేశారు. అనంతరం తీర్థ ప్రసాదము అందించారు.



### కళాశాల లెక్చలర్ కు రాజీనామా చేసి..

# భారీ మెజార్టీతో సర్పంచ్ గా గెలుపు



- ❍ బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచ్ గా పోటీ..
- ❍ 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటా
- ❍ అన్ని వర్గాల ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి చేస్తా
- ❍ తనను గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానన్న సర్పంచ్ రమేష్..

**చిగురుమామిడి డిసెంబర్ 21(జనంసాక్షి):** కళాశాల విద్యార్థులకు విద్యాభ్యాసం చేసే లెక్చలర్ తనకు అందివచ్చిన రిజర్వేషన్ ను సద్వినియోగం చేసుకొని సర్పంచ్ గా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందాడు. కరీంనగర్ జిల్లా ముదిమణిక్యం గ్రామంలో జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లోని ఓ డిగ్రీ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేస్తున్న బోయిని రమేష్ గ్రామంలోని అన్ని వర్గాల ప్రజల అండదండలతో సర్పంచ్ గా పోటీ చేశారు.ఎంతోమంది విద్యార్థులకు విద్యాబోధన అందించి వారి జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేసిన రమేష్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ను సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించుకొని, వెంటనే తన లెక్చలర్ వృత్తికి రాజీనామా చేశారు.తన ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామస్తులందరూ సహకరించడంతో సర్పంచ్ తోపాటు ఉపసర్పంచ్ ను సైతం గెలిపించుకున్నాడు.క్రమశిక్షణ,పట్టుదల,మంచితనం ప్రజల్లో మమకమై ఉండే రమేష్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా గత ఐదు సంవత్సరాలుగా రమేష్ పని చేస్తున్నారు.బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా తన ప్యానల్ తో పోటీ చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఓటు వేయడంతో ఊహించని విధంగా విజయం సాధించాడు.గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమం,ప్రజలకు 24గంటలు అందుబాటులో ఉండడం,ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా వెంటనే స్పందించడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ రమేష్ వివరించారు.తనపై నమ్మకంతో తనకు భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ, పార్టీల నాయకులకు రమేష్ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ గెలుపు తనది కాదని,గ్రామ ప్రజలదని, తాను గెలిచేంతవరకు తనతో వెన్నంటి ఉండి నడిపించిన యువ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.సర్పంచ్ గా గెలుపొందిన బోయిని రమేష్ ను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు.గ్రామ అభివృద్ధిలో గ్రామ ప్రజలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బోయిని రమేష్ గెలుపుతో ముదిమణికే గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.యువజన సంఘాల నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంతోషాన్ని వెళ్లబుచ్చారు.

## ఇందిరమ్మఇళ్లు ప్రజల గృహకలల సాకారం

### రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్ 21(జనంసాక్షి):** ఇందిరమ్మఇళ్లు ప్రజల గృహకలల సాకారం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలో బాలనగర్ లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కలలు సాకారం అవుతున్న రోజులు ఇవే అన్నారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు .ఇందిరమ్మ ఇళ్లు పథకం వల్ల ప్రజల జీవితాల్లో వెలుగులు పూస్తున్నాయని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.



## రాష్ట్రపతి 'ఎట్ హోమ్' కార్యక్రమంలో పాల్గొన్న సుడా చైర్మన్

కరీంనగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి) :

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతకాల విడిది సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన'ఎట్ హోమ్'రిసెప్షన్ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పరిచయ కార్యక్రమంలో రాష్ట్రపతి కి నమస్కారం చేసి పరిచయం చేసుకొని అనంతరం ముఖ్యమంత్రి, గవర్నర్, మంత్రులు, ఎమ్మెల్యేలు కార్పోరేషన్ చైర్మన్లతో కలిసి తేనీటి విందులో పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 3వేల ఆర్థిక సహాయం అందజేసిన గుంటి ఎల్లయ్య...

### గుంటి ఎల్లయ్య సేవలను అభినందిస్తున్న మండల ప్రజలు..

చిగురుమామిడిడిసెంబర్21 (జనంసాక్షి):
మండలంలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన ఇల్లందుల లస్మవ్వ(90) ఇటీవల అనారోగ్యంతో మృతి మృతిచెందగా వారి కుటుంబాన్ని ప్రముఖ సామాజిక సేవకులు గుంటి ఎల్లయ్య పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.నీరుపేద కుటుంబానికి చెందిన లస్మవ్వ మృతి చెందడంతో వారి ఆర్థిక పరిస్థితి బాగా లేదని గ్రామస్తులు చెప్పడంతో వెంటనే ఆ కుటుంబానికి గుంటి ఎల్లయ్య 3వేల రూపాయల నగదును ఆర్థిక సహాయం అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు.రామంచ గ్రామంలో సైతం నిరుపేదలు ఎవరు మృతి చెందిన తనకు తోచిన సహాయం అందజేస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు గుంటి ఎల్లయ్య. ఆపదలో అండగా నిలుస్తూ ధైర్యాన్ని ఇస్తున్న గుంటి ఎల్లయ్యను మండల ప్రజలు,గ్రామస్తులు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు ముంజ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల జగన్ గౌడ్,చాకలి దుర్గయ్య, నిమ్మకంటి రవి,ఇల్లందుల నరేష్,తదితరులు ఉన్నారు.






## వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ..

### ప్రమాదాల నివారణకు సహకరించాలి : ఎస్ఐ

**పెద్ద కొడప్గల్ డిసెంబర్ 21 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని అంజని గేట్ దగ్గర జాతీయ ప్రధాన 161 రహదారిపై ఆదివారం ఎస్సై అరుణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు కచ్చితంగా ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ లను ఉపయోగించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

రీగిరి దిగంబర్ కు

## శ్రద్ధాంజలి ఘటించిన ప్రైవేటు యాజమాన్యం



**బోధన్, డిసెంబర్ 21 ( జనంసాక్షి ) :**
ప్రైవేటు పాఠశాలల మరియు కళాశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో మాతృశ్రీ విద్యాసంస్థల అధినేత శ్రీగిరి దిగంబర రావు మృతికి ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. వారు మమ్మల్ని వదిలి అనంత లోకాలకు వెళ్లడం జరిగిందని, వారి మరణం బోధన్ విద్యావ్యవస్థకు తీరనిలోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ నిర్వహించిన పెద్దపల్లి రూరల్ ఎస్సై బి మల్లేశం

**పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) :**
పెద్దపల్లి రూరల్ ఎస్సై బి మల్లేశం ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం సిపి అంబర్ కిషోర్ జ ఆదేశాల మేరకు ఏసిపి జి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని అట్టి వాహనదారులు పట్టుబడినతో కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు వాహనాలు ఆపకుండా అతి స్పీడ్ తో వెళుతున్నారని అది ప్రమాదకరమని వాహనం ఆపినప్పుడు ఆపి సమాధానం ఇవ్వాలని ఆపకుండా వెళ్ళిన వాహనదారులకు కఠిన చర్యలు ఉంటాయని ఆపకుండా వెళ్లి ప్రమాదానికి గురైయితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ప్రతి వాహనదారునికి వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి, సిబ్బంది, ఏలియా, తదితరులు ఉన్నారు.



# ప్రెస్ క్లబ్ పేరుతో అక్రమ వసూళ్లు..

**గుర్తింపు లేకున్నా విలేకరులుగా చెలామణి**

**అయోమయంలో నాయకులు, అధికారులు**

**ఎడపల్లి, డిసెంబర్ 21 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలో ప్రెస్ క్లబ్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ప్రెస్ క్లబ్ కు చెడ్డ పేరు తెస్తున్నారని మండల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో వారికి ఎలాంటి గుర్తింపు లేకపోయినప్పటికీ ప్రెస్ క్లబ్ సభ్యులుగా చలామణి అవుతూ వసూళ్లకు పాల్పడడంపై విలేకరులు సైతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో ప్రెస్ క్లబ్ పేరు చెప్పుకొని తాము మొత్తం 18 మంది విలేకరులమని చెబుతూ పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని నాయకులు బాహాటంగా స్పష్టం చేస్తున్నారు. కొంతమంది నాయకులకు అయితే మద్యం బాటిల్లను అడిగి సుమారు 40 మద్యం బాటిళ్లు వసూలు చేసినట్లు సమాచారం. ఈ విషయంలో ఓ కార్యక్రమంలో మండలంకు చెందిన ఇద్దరు నాయకులు సదరు వ్యక్తి గురించి బాహాటంగా సదరు వ్యక్తి వసూలు చేసిన తీరు మిగతా విలేకరుల ముందే తమ గోడు వెలబుచ్చుకున్న విషయం ప్రతీ ఒక్కరికీ తెలిసిందే. అయితే సదరు వ్యక్తికి ఎలాంటి గుర్తింపు కార్డు లేకపోయినప్పటికీ తాను ప్రెస్ క్లబ్ కు చెందిన వ్యక్తిని అంటూ అటు అధికారులను, నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నాడనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా ఎడపల్లి మండలంలో అతనికే ఎలాంటి గుర్తింపు లేకపోయినప్పటికీ మిగతా వారి గురించి ఆయన మన మండలం కాదు వారిని పట్టించుకోవద్దు అంటూ అధికారులకు, నాయకులకు ఉసి గొల్పడం అలవాటుగా మారిందని చెప్పవచ్చు. విలేకరిగా చెలామణి కావాలంటే ప్రభుత్వం గుర్తింపు పొందిన ఆక్రిడేసన్ కార్డు ఉండాల్సి ఉంటుంది. అయితే సదరు వ్యక్తికి కనీసం గుర్తింపు కార్డు లేకపోయినప్పటికీ అధికార పార్టీ నాయకులు తన వెన్నంటే ఉన్నారంటూ కార్యకర్తలను, నాయకులను, అధికారులను భయభ్రాంతులకు గురి చేయడం. మండలంలో ఆయనకు అలవాటు గా మారిందని చెప్పవచ్చు.

అంతేకాకుండా ఇటీవల జర్నలిస్టులకు ప్లాట్ల కేటాయింపు విషయంలో సైతం విలేకరులకు ప్లాట్లు బూచి చూపిస్తూ వారిని సైతం తన అదుపులో ఉంచు కున్నారనే ఆరోపణలు లేకపోలేదు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తాను ఎంత చెపితే అంతా అంటూ మండలంలో నూతనంగా ఎన్నిక అయిన ప్రజా ప్రతినిధులను, నాయకులను తనకు అను కూలంగా మలుచు కుంటూ పబ్బం గడుపుతున్నా రనే ఆరోపణలు మండలంలో జోరుగా వినిపి స్తున్నాయి. తాను పనిచేసే ఛానల్ అని చెప్పుకునే సదరు వ్యక్తి న్యూస్ ఎడపల్లి మండలంలో ఎక్కడా రాకపోయినప్పటికీ తాను మాత్రం మిగతావారిని విమర్శించడం సిగ్గుచేటు అని మండల ప్రజలు, అధికారులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. మండలంలో కేవలం తన ఉనికి కోసం మిగతా విలేకరులను బద్నాం చేస్తూ తన వయస్సుకు తగ్గ పనులు చేయకపోవడం ఆయన విధేయతకే వదిలి వేయాల్సి వస్తుందని విలేకరులు స్పష్టం చేస్తున్నారు. అయితే ఈ విషయంలో సదరు వ్యక్తి చెప్పే మాటలు ఎవరూ నమ్మవద్దని అధికారులు, నాయకులు గ్రహించి ప్రభుత్వం గుర్తించిన విలేకరులకు తమ మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**రుద్రంగి డిసెంబర్ 21 ( జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్ప సేవ సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పూజ మహోత్సవనీలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షుడు అట్టపల్లి మల్లేశం



రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**

కేరళలోని తమ్మనం పట్టి అయ్యప్ప దేవాలయంలో శ్రీ షష్ఠ అన్న ప్రసాద సేవా ట్రస్ట్ అధ్యక్షుడు చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో డిసెంబర్ 15 నుండి వచ్చే నెల 15 వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని పందలం రాజావారు రాజా రవి వర్మ ఈ నెల 15 న అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.



ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు భోజనాలు ఏర్పాటు చేశామని అలాగే రాత్రి అల్పాహారం అయ్యప్పలకు ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప స్వాములు అందరూ కూడా దిండిగల్ నుండి కుమ్లిపోయే దారిలో తమనం పట్టిలో ఉంటుందని ఇక్కడ వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించాల్సిందిగా అధ్యక్షుడు చంద్రశేఖర శర్మ కోరారు. ఈ ప్రారంభోత్సవానికి నాచారం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతీ స్వామిజీ, మల్లారం స్వామిజీ బాలయోగి పిట్ల కృష్ణ స్వామిజీ పాల్గొన్నారు. భోజనాలని బఫే సిస్టంలో కాకుండా కూర్చొని భోజనం పెట్టడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమని, కూడా అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా గొప్పదని అయ్యప్పలకి భోజనం పెట్టడం శ్రీ శాస్త్ర అన్నప్రసాద సేవ ట్రస్ట్ వాళ్ళని అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి భాను దాస్ కులకర్ణి, లక్ష్మారెడ్డి, ప్రకాష్, మణిరాజ్ మరియు సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊటుపెల్లిలో కి/శే/గజేల్లి బుచ్చిరాజాం స్మారక క్రాస్ కంట్రీ పోటీలు ప్రారంభం

**కథలాపూర్, డిసెంబర్ 21,(జనంసాక్షి)** కథలాపూర్ మండలంలోని ఊటుపల్లి గ్రామంలో కీ॥శే॥ గజెల్లి బుచ్చిరాజం మాజీ సర్పంచ్ స్మారకార్తం జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీలను ప్రారంభించిన కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్స్ అందించినారు అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాల్లో ఈ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని యువతీ యువకులు చరవాణి వదిలి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని క్రీడల వలన స్నేహభావం ఏర్పడతాయని గెలుపు ఓటములను సమానంగా తీసుకుని, విద్యార్థి దశ నుండి క్రీడాకారులుగా రాణించాలని అన్నారు కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం మాట్లాడుతూ క్రీడల వలన ప్రభుత్వ ఉద్యోగంలో రిజర్వేషన్ ఉంటుందని ప్రతి ఒక్కరూ క్రీడాకారులుగా రాణించాలని కోరారు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ఈ పోటీల్లో 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారనీ తెలిపారు. అండర్ 16/18/20/మెన్, ఉమెన్ బాలబాలికలు యువతీ యువకులకు ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని



గెలుపొందిన క్రీడాకారులను వచ్చే నెల తేదీ 02/01/2026 రోజున హైదరాబాదులో గచ్చిబౌలి స్టేడియం లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు గెలుపొందిన క్రీడాకారులకు బంగారు ,వెండి ,కాంస్య పథకాలు మెరిట్ సర్టిఫికెట్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ , పాల లక్ష్మి నవీన్ ఉప సర్పంచ్ ముద్దం శేఖర్, మాజీ సర్పంచ్ గంగారం, మాజీ ఉపసర్పంచ్ అడ్డగట్టు భూమయ్య మరియు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సంఘం ఉపాధ్యక్షులు ఉ న్యాయవాది గజెల్లి రాందాస్, కోశాధికారి బి కొమురయ్య, అంజయ్య, కార్తీక్, సాగర్, నరేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి తర్వాతే ఎన్నికలు!

- ○వచ్చేనెల చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ ఉండవు!
- ○వచ్చే నెల మొత్తం ఓటరు జాబితా సవరించే అవకాశం
- ○అది పూర్తయ్యే వరకు ఎన్నికలు సాధ్యం కాదని స్పష్టీకరణ
- ○గతంలో నమోదైన కోర్టు కేసులతో ఎలక్షన్ కమిషన్ అప్రమత్తం
- ○జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ
- ○ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతల ఎదురుచూపులు



**నిజామాబాద్ బ్యూరో, జనంసాక్షి డిసెంబర్ 21:** పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎలక్షన్స్ కోసం నేతలు ఎదురు చూస్తున్నారు. త్వరలోనే ఎన్నికలు జరుగు తాయని అందరూ భావిస్తున్నారు. కానీ, జనవరి చివరి వరకు ఎలాంటి ఎలక్షన్స్ నిర్వహించే అవకాశం లేదని రాష్ట్ర ఎన్నికల అధికారులు సంకేతాలు ఇస్తున్నారు. ఓటరు జాబితా సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్నది. కేంద్ర ఎన్నికల సంఘం జనవరి మొదటి వారంలో విడుదల చేసే ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకొని ఓటరు లిస్టును తయారు చేయాలని స్టేట్ ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. దీని ఆధా రంగానే ఆఫీసర్లు ముందుకెళ్తున్నారు. అప్పటి వరకు ఎలాంటి ఎన్నికలూ నిర్వహించే అవకాశంలేదని చెబుతున్నారు. చట్ట పరంగా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుందని, లేని పక్షంలో కోర్టు కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందనే ఉద్దేశంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

### మున్సిపాలిటిల్లోనూ సవరణ

మున్సిపాలిటిల్లోనూ ఓటరు జాబితాను సవరిం చాల్సి ఉంది. అయితే ప్రభుత్వం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇంత వరకు వార్డుల విభజన వివరాలు పంపించలేదని తెలిసింది. వార్డుల విభజన పూర్తయినట్టు సమాచారం అందిస్తే కానీ ఎన్నికల సంఘం వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేసేందుకు అవకాశంఉంటుంది.

జులైలో ఓటరు జాబితా తయారు చేసిన తర్వాత డిసెంబర్లో ఎన్నికలు నిర్వహిం చారు. ఈ మధ్య పేరు నమోదు చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాల్సి ఉంది. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని చట్టంలోనూ ఉంది. దీంతో కొందరు కోర్టుకు వెళ్లారు. ఇలా 50 వరకూ కేసులు నమోదయ్యాయి. ఇది ఉద్దేశ పూర్వకంగా జరగకపోయినా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం, కోర్టు ఆదేశాలతో నోటిఫికేషన్ రద్దు కావడం, సర్పం చ్ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటరు జాబితా సవరించడం సాధ్యం కాలేదు. ఈసారి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో అలాంటి పొరపాట్లు జరగ కుండా అధికారులు జాగ్రత్తలు తీసు కుంటున్నారు.

### జులైలో చివరి సారిగా ఓటరు జాబితా సవరణ

గత జులై నెలలో రాష్ట్ర ఎన్నికల సంఘం చివరి సారిగా ఓటరు జాబితాను సవరించింది. ఆ తర్వాత సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తిరిగి కోర్టు ఆదేశాలతో నోటిఫికేషన్ రద్దు కావడం, ఆ తర్వాత పంచాయతీ ఎన్నికలు నిర్వహించడంతో ఓటరు జాబితాను సవరించడం సాధ్యం కాలేదు. 2026 జనవరి మొదటి వారంలో కేంద్ర ఎన్నికల సంఘం తాజా ఓటరు జాబితాను ప్రకటిం చగానే ఆ జాబితా ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరనుంది. అక్కడి నుంచి వచ్చేందుకు కొంత సమయం పడుతుందని, ఆ తర్వాత సవరణకు షెడ్యూల్ ప్రకటిస్తారని సమాచారం. ఇలా జనవరి మూడో వారం వరకు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిసింది. ఓటరు జాబితా సవరణ తర్వాతే పోలింగ్ స్టేషన్లను ఖరారు చేయనున్నారు.

### జాబితా సవరిస్తేనే ఎలక్షన్స్..

ఓటరు జాబితా సవరించకుండా ఎన్నికలు నిర్వహించడం సాధ్యం ఎ న్నికల అధికారులు స్పష్టం చేస్తున్నా రు. ఒక వేళ ఎలక్షన్స్ నిర్వహిస్తే కో ర్టుల ద్వారా ఇబ్బందులు ఎదురవుతా యని, చట్ట పరంగానూ ఇక్కట్లు ఉం టాయని ఆఫీసర్లు స్పష్టం చేస్తున్నారు.

## నూతనంగా గెలిచిన సర్పంచులు జాతీయ ఉపాధి హామీ పథకానికి

# మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని డిమాండ్



ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరును తొలగించిన బిజెపి, ప్రజల మనసులలో నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించలేరు.. డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..

స్వతంత్ర ఉద్యమం నుండి పిరికిపందలా బయటకు వచ్చిన వీరసావర్కర్ బిజెపికి దేవుడయ్యాడు : మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు..

ఈ దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీని బిజెపి అవమానిస్తుంది, దేశ స్వాతంత్రంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ఎక్కడైనా కనిపించాయా.. ఉపాధి హామీ పనికి వెళ్లిన ఎంతో మంది కూలీలు గాంధీ పనికి వెళ్ళామని గర్వంగా చెప్పుకునేవారు.. మానకొండూరు ఎమ్మెల్యే, డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ..

జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించేందుకు గాను గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త ఆ పథకం విశిష్టతను ప్రజలకు వివరించాలి. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి..

ప్రయోజనకరమైన పథకాలను పేర్లు మార్చడంతో పాటు ఆ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్..

**కరీంనగర్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 21(జనంసాక్షి):** జాతీయ ఉపాధి హామీ చట్టం పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించి కొత్త పథకాన్ని తెస్తూ బీజేపీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నగరంలోని కార్ఖానా గడ్డ గాంధీ రోడ్ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కరీంనగర్ జిల్లా కాంగ్రెస్, కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు వి. హనుమంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ లు హాజరై నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు మాట్లాడుతూనాడు ఈ దేశానికి నాయకత్వం వహించి స్వాతంత్రం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జవహర్లాల్ నెహ్రూ, గాంధీ కుటుంబం పై కుట్ర చేస్తున్నారని, నాడు తిండి గింజలేని ఈ దేశంలో పరిశ్రమలు స్థాపించడంతోపాటు వ్యవసాయాన్ని ప్రోత్సహించి ప్రపంచ దేశాలకు ఈ దేశాన్ని పరిచయం చేసిన గొప్ప నేతగా నెహ్రూ చరిత్రలో నిలిచిపోయారని, హిందూ, ముస్లిం, సిక్ లాంటి అన్ని మతాలవారు ఈ దేశంలో ఉన్నారు అందరూ కలిసి ఐక్యమత్యంగా ఉండాలనేది నాటి నేతల ఉద్దేశం, భారతదేశ సంస్కృతిలో అన్ని కులాలు అన్ని మతాల వారిని సమానత్వంతో చూడాలని ఒక చట్టం తీసుకువచ్చే కార్యక్రమంలో భాగంగా నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రూపంలో ఒక ఆలోచన చేసినారు. బిజెపి పార్టీలో స్వాతంత్రంలో ఎంతమంది పాల్గొన్నారో నరేంద్ర మోడీ చెప్పాలన్నారు. ఈ చట్టాన్ని మార్చే విషయంలో బిజెపి వైఖరి మార్చుకోకపోతే దేశవ్యాప్తంగా ఉద్యమం చేయడానికి కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ...మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కొనసాగించాలని ఎలాంటి మార్పులు చేసినా సహించబోమని డిమాండ్ చేస్తూ ఆదివారం కరీంనగర్ పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా ఏఐసీసీ పీసీసీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, నాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును పెట్టడం జరిగిందని, సత్యం అహింస ద్వారా ఈ దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహాత్మా గాంధీ చూపించిన మార్గాన్ని ప్రపంచంలోని అనేక దేశాలలో ఒబామా, నెల్సన్ మండేల లాంటి వాళ్ళు మహాత్మా గాంధీ స్ఫూర్తితో వారు చూపిన మార్గాన్ని ఎంచుకొని ఆ దేశాలకు స్వతంత్రాన్ని తీసుకువచ్చిన చరిత్ర ఉంది. నూతనంగా గెలిచిన సర్పంచులు జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపాలి అని పిలుపునిస్తున్నాను. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... ఎందరో మహానుభావుల త్యాగం ఫలితంగా ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, ఈ స్వాతంత్ర పోరాటానికి నాంది పలికి దానిని నడిపించి స్వాతంత్రం తీసుకు వచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ, అలాంటి మహా నేతను స్మరించుకుంటున్న పేదల నుండి వారి మనసులో నుండి మహాత్మా గాంధీని దూరం చేయాలనే ఆలోచనతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి గాంధీని బిజెపి ప్రభుత్వం తొలగించింది, రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు, నా నియోజకవర్గంలో ఉపాధి హామీ పనికి వెళ్లిన ఎంతో మంది కూలీలు గాంధీ పనికి వెళ్ళమని గర్వంగా చెప్పుకునేవారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... మహాత్మా గాంధీ లాంటివారు కాంగ్రెస్ జెండా చేతపట్టి స్వాతంత్రాన్ని సాధిస్తే, అప్పట్లో ఇంకా పురుడు పోసుకొని బిజెపి మహాత్మా గాంధీ ని ప్రజల నుండి దూరం చేయాలని చూస్తుందని, సోనియా గాంధీ యూపీఏ చైర్పర్సన్ గా ఉన్నప్పుడు పేదల కడుపు నింపాలని వంద రోజుల పని దినాలను కల్పిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయంలో ఈ పథకం తీసుకురావడం జరిగిందని, పేద ప్రజలను ఆదుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. బిజెపి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క పథకాన్ని తీసుకురాలేక పోయింది, ఉన్న పథకాల నుండి మహాత్ముల పేరును తొలగించాలని చూస్తుందన్నారు.

కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం నాడు రైతు చట్టాలను తీసుకువస్తే దానిపై రాహుల్ గాంధీ నేతృత్వంలో పోరాటం చేయడం ద్వారా వాటిని బిజెపి ప్రభుత్వం రద్దు చేసుకుంది, పేద ప్రజలకు లాభం జరగకుండా బిజెపి ప్రభుత్వం నేడు చట్టంలో మార్పు తీసుకురావడం జరిగిందని, ఇతర దేశాలలో ఉన్న భారతదేశ సంపాదనను తీసుకోవచ్చి ప్రతి భారతీయుడి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన బిజెపి నేడు ప్రయోజనకరమైన పథకాలను పేర్లు మార్చడంతో పాటు ఆ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగింపు చేయడం పట్ల ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలిపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి రహమత్ హుస్సేన్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, ఆరేపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,ఎండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్,కొర్వి అరుణ్ కుమార్, బానోతు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్యాల సుజిత్ కుమార్, లింగంపల్లి బాబు, వెన్నం రజిత రెడ్డి,కామ్ రెడ్డి రామ్ రెడ్డి, ముత్యం శంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయము తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ట్రినిటీ సి బి ఎస్ ఈ విద్యార్థి ఎంపిక

### అభినందించిన ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి



**పెద్దపల్లి,డిసెంబర్ 21(జనంసాక్షి) :** ధర్మారం మండలం నంది మేడారం లో పెద్దపల్లి అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలోక్రాస్ కంట్రీ పోటీలు జరిగగా. పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ సిబిఎస్ ఈ విద్యార్థి ఎంపిక అయ్యారు.. అందులో.. అండర్ 16 బాలుర విభాగంలో 2 కిలోమీటర్ల పరుకు పందంలో ఎ రాజు కుమార్ మొదటి స్థానం సాధించి ఈ నెల 2 వ తేదీన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది వీరిని ట్రినిట్ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మమతా ప్రశాంత్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ సబర్ ముఖర్జీ,వైస్ ప్రిన్సిపాల్ రాహుల్ పర్మర్, పిటీలు అజయ్ ,మౌనిక మరియు ఉపాధ్యాలు అభినందించారు.

## రాజీయే రాజమార్గం..

### సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్

**వేములవాడ, డిసెంబర్ 21(జనంసాక్షి):** లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాజీయే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో రాజి కుదుర్చుకున్న కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేయకుండా, ఇబ్బంది పడకుండా రాజీ కుదుర్చుకునే కేసులను పరిష్కరించుకొని ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా 711 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్ పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

